

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

23 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికకు

# ఏర్పాట్లు పూర్తి



**హైదరాబాద్ ఏప్రిల్ 22, (నవభూమి ప్రతినిధి) :** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రేపు (బుధవారం) ఉదయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల జరుగనుంది. ఏప్రిల్ 25న (శుక్రవారం) కౌంటింగ్ జరుగనుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ కోసం ఓ మైక్రో అబ్జర్వర్, ఓ కౌంటింగ్ సూపర్‌వైజరు, ఇద్దరు సహాయకులతో ఓ బృందాన్ని నియమించారు. ఎన్నికల కోసం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకటి కార్పొరేటర్లకు, మరొకటి ఎక్స్ ఆఫీషియో సభ్యులకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీ పార్టీలు పోటీలో ఉన్నాయి.

ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థి గా గౌతమ్ రావు బరిలో ఉన్నారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లు 112, కార్పొరేటర్లు 81,ఎక్స్ ఆఫీషియో సభ్యులు 31 మంది ఓటు వేయనున్నారు.

ఈ ఎన్నికల్లో పోటీ చేయబోయే పార్టీ బలాబలాను ఇప్పుడు చూద్దాం. ఎంఐఎం పార్టీకి 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలిపి మొత్తం 50 మంది ఉన్నారు. అలాగే బీజేపీకి 18 మంది కార్పొరేటర్లు, 6గురు ఎక్స్ ఆఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 24 మంది ఉన్నారు. ఇటు కాంగ్రెస్‌కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు సహా మొత్తం 14 మంది ఉన్నారు. బీఆర్ఎస్‌కు 15 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలిపి మొత్తం 24మంది ఉన్నారు. సరిపడా సంఖ్యా బలం లేకపోయినప్పటికీ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తొలిసారి బరిలో నిలిచింది. ఇరవై రెండేళ్లుగా ఏకగ్రీవం అవుతున్న హైదరాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతున్న విషయం తెలిసిందే. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరుగుతోంది. దీంతో ఈ ఎన్నికల్లో ఎవరు నెగ్గుతారు అనే ఉత్కంఠ నెలకొంది.

కాగా.. మే 1న ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రభాకర్ పదవీకాలం ముగియనుండటంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 28న నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లను స్వీకరించడం జరిగింది. ఏప్రిల్ 7న నామినేషన్లను పరిశీలించగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా నిర్ణయించారు. ఇక ఏప్రిల్ 23 పోలింగ్, ఏప్రిల్ 25న ఓట్ల లెక్కింపు జరుగనుంది.

# ఇంటర్ ఫలితాలు విడుదల

- గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత ఉత్తీర్ణత నమోదు
- ఫస్టియర్‌లో 66.89%, సెకండియర్‌లో 71.37% పాస్
- అమ్మాయిల్లో 74.0%, అబ్బాయిల్లో 57.56% ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో మేడ్చల్, సెకండియర్‌లో ములుగు జిల్లా ఫస్ట్
- రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు నేటి నుంచే దరఖాస్తులు



**హైదరాబాద్ ఏప్రిల్ 22, (నవభూమి ప్రతినిధి) :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ఫస్ట్ , సెకండ్ ఇయర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం, సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో గతేడాది కంటే పాస్ పర్సంటేజ్ పెరిగిందని భట్టి చెప్పారు. ఈ ఏడాది ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో బాలికలు 73 శాతం, ఇంటర్ సెకండియర్‌లో 77.73 శాతం ఉతీర్ణత సాధించారని వెల్లడించారు. మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఇంటర్ బోర్డు వారం గడువు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. కాగా, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలకు మొత్తం 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ www.tgbie.cgg.gov.inలో చూసుకోవచ్చని బోర్డు అధికారులు తెలిపారు. అలాగే ఈసారి ప్రతీ విద్యార్థి మొబైల్ ఫోన్‌కు ఫలితాల లింక్ పంపనున్నట్లు వెల్లడించారు. లింక్‌పై క్లిక్ చేసి హాల్ టికెట్ వివరాలు నమోదు చేసి ఫలితాలు పొందవచ్చని చెప్పారు. గతంలో సర్వర్ డౌన్ లాంటి సమస్యలు ఎదురైన అనుభవాల నేపథ్యంలో ఈసారి అలాంటి సాంకేతిక సమస్యలు ఎదురవకుండా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇంటర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఫలితాల నేపథ్యంలో ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం విద్యార్థుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్) పంపారు. 'పరీక్షల్లో జయాపజయాలు సహజం. ఫెయిలయ్యారనో, ఆశించిన విధంగా మార్కులు రాలేదనో నిరుత్సాహ పడవద్దు. మరింత శ్రమించండి.. రెట్టింపు పట్టుదలతో పోరాడండి. విజయం మీ బానిస అవుతుంది' అంటూ స్ఫూర్తిదాయక సందేశాన్ని పంపారు. ప్రతి విద్యార్థికీ ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని, వారి ప్రతిభను కేవలం మార్కుల ఆధారంగా అంచనా వేయలేమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని, వారికి అండగా నిలబడాలని సూచించారు. ఫలితాల అనంతరం మానసిక ఆందోళనతో ఉన్న విద్యార్థులు టెలీమానస్ టోల్‌ఫ్రీ నంబర్ 1800 891 4416కు కాల్ చేయవచ్చని అన్నారు. కాగా, మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు హాజరయ్యారు

# గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు



**హైదరాబాద్ ఏప్రిల్ 22, (నవభూమి ప్రతినిధి) :** గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు సినీ నిర్మాత దిల్ రాజు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. జూన్ 14న భారీ స్థాయిలో ఈ అవార్డుల వేడుక జరగనుంది. మంగళవారం నుంచి జ్యూరీ సభ్యులు సినిమాలను చూసిన అనంతరం ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ. జూన్ 14న హైటెక్స్‌లో గద్దర్ అవార్డుల వేడుకను జరపనున్నట్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో మొదటిసారిగా గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తున్నామని చెప్పారు

**భట్టి విక్రమార్క మాట్లాడుతూ..**

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా జరగనున్న అవార్డుల వేడుకని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దురదృష్టం .. దశాబ్దకాలంలో ఎలాంటి అవార్డులు పోత్సాహకాలు సినీ పరిశ్రమ చూడలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహించిందని, ఎక్కడో ఉన్న సిని పరిశ్రమను ఇక్కడకు తీసుకురావటం.. ఫిలింనగర్ ఏర్లాటు.. కార్మికులకు హౌసింగ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం తనవంతు కృషి చెస్తున్నానని, సినిమా పరిశ్రమను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి గద్దర్ చలనచిత్ర అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారని భట్టి విక్రమార్క అన్నారు.

**ఎన్ని విమర్శలు వచ్చినా..**

గద్దర్ తెలంగాణా సంస్కృతి భావాజాలాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని, ఒక శతాబ్దానికి ఓ మనిషి అలాంటివారు పుడతారని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావానికి గద్దర్ తన పాటలతో కృషి చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరు మీద అవార్డులు ఇస్తున్నామన్నారు. గద్దర్ అవార్డుల ప్రధానోత్సవంగురించి అందరూ గొప్పగా మాట్లాడు కోవాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని చెప్పామన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ట్రాన్స్ పరెంట్‌గా ఉత్తమ సినిమాలను ఎంపిక చేయాలని జ్యూరీ సభ్యులను కోరుతున్నామన్నారు. గద్దర్ పేరుతో ఇచ్చే అవార్డులపై ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన పేరుపైనే అవార్డులు ఇస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

**గద్దర్ అవార్డ్స్ జ్యూరీ ఛైర్ పర్సన్ జయసుధ మాట్లాడుతూ**

గద్దర్ తెలంగాణా ఫిలిం అవార్డ్స్ జ్యూరీకు చైర్ పర్సన్‌గా తనను ఎంపిక చేసినందుకు జయసుధ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి, సినీ నిర్మాత దిల్ రాజు ధన్యవాదాలు తెలిపారు. మా జ్యూరీ మెంబర్స్ అందరూ కలిసి ఉత్తమ సినిమాలను ఎంపిక చేస్తామని జయసుధ అన్నారు.

కాగా పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి, దిల్ రాజు, జయసుధ, జ్యూరీ మెంబర్స్.. శ్రద్ధాంజలి ఘటించారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం వల్ల మంగళారం విడుదల చేయాల్సిన గద్దర్ అవార్డుల లోగో ఆవిష్కరణ వాయిదా పడింది. త్వరలోనే సీఎం చేతుల మీదుగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులు లోగో ఆవిష్కరణ జరుగుతుందని వారు తెలిపారు.

# హైదరాబాద్ మియాపూర్‌లో దారుణం

**హైదరాబాద్ ఏప్రిల్ 22, (నవభూమి ప్రతినిధి) :** మియాపూర్‌లో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో భార్య, అత్తపై అల్లుడు మహేష్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో గాయాల పాలైన ఇద్దరిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్‌లో ఈ ఘటన జరిగింది. శ్రీదేవిని మహేష్ ప్రేమ వివాహం చేసుకొని క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా దంపతులిద్దరూ తరచుగా గొడవపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి భార్య శ్రీదేవితో పాటు అత్తపై మహెష్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ప్రస్తుతం భార్య శ్రీదేవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శ్రీదేవి తల్లి మెడపై తీవ్ర గాయాలు కావడంతో ఐసీయూలో ఉంచి డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ములుగు జిల్లా, వెంకటాపురం మండలానికి చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ మిస్సింగ్ విషాదాంతమైంది. ఈ కేసును హనుమకొండ పోలీసులు చేధించారు. చిడెం సాయి ప్రకాష్ సుపారీ గ్యాంగ్ చేతిలో హతమయ్యారు. ఈ హత్యకు శ్రీనివాస్ అనే కానిస్టేబుల్ కారణంగా తెలుస్తోంది. సాయిప్రకాష్ పిన్నితో కానిస్టేబుల్‌కు ఉన్న వివాహేతర సంబంధమే కారణం. గతంలో వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు సాయి ప్రకాష్ పిన్నితో అక్రమ సంబంధం ఉంది. ఈ విషయం తెలుసుకున్న సాయిప్రకాష్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్





**వీపనగండ్ల ఏప్రిల్ 23 నవభూమి-** దళిత రత్న అవార్డులు అందుకున్న దొమ్మాటి శివకుమార్, మీసాల ఎల్లేష్ లను, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ మంగళవారం మాసబ్ ట్యాంకులోని తన చాంబర్ లో అభినందించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆయన ఆకాంక్షించారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, తెలంగాణ దండోరా విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ,,, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ వారి చాంబర్ లో మమ్మల్ని అభినందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు

# నాగెల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 నవభూమి న్యూస్:** నాగవెల్లి దుర్గయ్య, మొగిలయ్య, సాంబయ్య, రుద్రయ్య మరియు రవీందర్ వారి తల్లి నాగెల్లి గట్టమ్మ పరమపదించగా వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపెల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ పన్నూరు మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ మరియు సెంటినరీ కాలనీ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మరియు పన్నూరు మాజీ ఎంపీటీసీ కాపుర బోయిన భాస్కర్ ఎర్రబెల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు గుంట నరేష్, ఎడ్ల వెంకటేష్, జంగిలి వెంకటేష్, ఆకుల రాజు, నాగవెల్లి శరత్ కుమార్, వంశీ, వాసు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**రామగిరి, (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 నవభూమి న్యూస్:** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతోలి కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

- ఆర్.జి- త్రీ జి.యం

**రామగిరి, ఏప్రిల్ 22 నవభూమి న్యూస్:** సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 08 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను మంగళవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో లిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావులి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో



ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ ఫలితాలలో తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం

- 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్

**దామెర ఏప్రిల్ 22( నవభూమి):** దామెర మండలం ఓగ్లాపూర్ ఎస్బిఐటి క్యాంపస్ లో నిర్వహించబడుతున్నటువంటి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల పరకాల బాయ్స్ -1 ఇంటర్మీడియట్ విద్యార్థులు 2024-2025 విద్యా సంవత్సర ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించి ప్రతిభ కనబరచడం జరిగింది. ఈ కళాశాలలో ఎంఈసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.రామ్ చరణ్ 923 మార్కులు( %ని. చీశీ%: 2538222951 ) మరియు ఎం.డిల్లు శంకర్ 827 మార్కులు (%ని. చీశీ%: 2538222978 )సాధించి ఉత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 86% ఫలితం సాధించడం జరిగింది. ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ అభినందిస్తూ , మరిన్ని మంచి ఫలితాలతో ఉన్నత



స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి చైతన్య , శ్రీ చంద్రశేఖర్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట ఏప్రిల్ 23 నవభూమి-** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన 8 లక్షల కిష్టాపూర్ 10 లక్షలు రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సంగ్రుగు శ్రీకాంత్,కన్యరం కొంశెట్టి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, సంతోష్ యాదవ్, బోనాల గ్రామ అధ్యక్షులు రమేష్ తదిరులు పాల్గొన్నారు

# నేడు వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం,ఏపీఎం బుచ్చన్న



**వీపనగండ్ల, జనవరి 23 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నేడు యాసంగి వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మహిళా మండలి సమాఖ్య ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం బుచ్చన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో గోవర్ధనగిరి, వీపనగండ్ల, కల్వరాల, సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం గ్రామాలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే రైతు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేసి రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, రైతులు, మహిళా మండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# నల్ల హర్షితను అభినందించిన పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 నవభూమి న్యూస్:** తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్,(మంథని) లో సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్థిని నల్ల హర్షిత ఇంటర్మీడియట్ బై పి సి లో 991 మార్కులు పొందటం పట్ల కరీంనగర్ లో నీట్ పరీక్షకు కోచింగ్ తీసుకుంటున్న హర్షితను కలిసిన పెద్దపెల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బొద్దుల గంగయ్య అభినందనలు తెలియజేసి, శాలువాకప్పి, పూల బొకే అందించి, స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే పట్టుదలతో నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి డాక్టర్ అవ్వాలని దీవించారు.




# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రామగిరి, ఏప్రిల్ 22 నవభూమి న్యూస్:**యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు.
రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమం,విద్యార్థులతో ర్యాలీ

**మహబూబాబాద్ టౌన్/ ఇనుగుర్తి ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బి. వీరన్న, ఉపాధ్యాయ బృందంతో కలిసి మంగళవారం ఉదయం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, తల్లిదండ్రులను కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత విద్య, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, వారానికి మూడు గుడ్లు, ఉచిత వైద్య పరీక్షలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి, పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని, పాఠశాలపై నమ్మకంతో పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. హెడ్మాస్టర్ వీరన్న మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో దాతల సహకారంతో ప్రతి విద్యార్థికి టై, బెల్ట్, ప్లేట్, గ్లాస్, షూస్, బ్యాగ్లు ఉచితంగా అందజేస్తామని, డిజిటల్ తరగతి గదులు, ఆట వస్తువులు, గ్రంథాలయ పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అలాగే, 4వ తరగతి విద్యార్థులకు గురుకుల పరీక్షల కోసం ఉచిత కోచింగ్ అందిస్తామని వెల్లడించారు. ఏప్రిల్ 23, 2025న పాఠశాల చివరి పనిదినం సందర్భంగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు




అందజేస్తామని, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ముందస్తు బడిబాట కార్యక్రమం ర్యాలీలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరాచారి, రేవతి, సారంగపాణి, వైద్యర్యం, యాకన్న, ఇనుగుర్తి క్లస్టర్ సిఆర్పి నాగవాణి పాల్గొన్నారు

# బరువుతో కాదు బాధ్యతతో చేస్తున్నాం: మేకల మారుతి యాదవ్

- సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ



**నవభూమి :-** అర్జీ టు ఏరియాలోని ఓసిపి త్రి లో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న సంకరి శ్రీనివాస్ శ్రావణి యాదవ్ కుమారుడు కోమన్ యాదవ్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని రత్నపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం అందజేయడం జరిగింది. అనంతరం యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మహిళ దినసరి కూలీ పని చేస్తూనేతన ముగ్గురూ మనవాళ్ళను చూసుకుంటుంది.వారికి ఇల్లు కూడా సరిగా లేదని మా ప్రతినిధి బుడిగే క్రాంతి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సహాయం చేయడం జరిగింది. మేము సహాయం అందించే కుటుంబాలు ఆరోగ్యరీత్యా, వయస్సు భారం వల్ల పని చేసుకోలేక ఇబ్బంది పడే వారికి, పని చేస్తేగాని పూట గడవని వారిని గుర్తించి సహాయం చేస్తున్నామని తెలిపారు.సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా పేదవారి ఆకలి తీర్చడం అనేది బరువుగా కాకుండా బాధ్యతగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే సహాయం చేసినందుకు శ్రీనివాస్ కుటుంబసభ్యులకు సింగరేణి యువ బలగం టీం తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మేడుదుల నరేందర్,ఉడత ఓదెలు,కట్ట సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు





**వీపనగండ్ల, ఏప్రిల్ 23 నవభూమి-** మంగళవారం తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన జూనియర్ కళాశాల ప్రథమ ద్వితీయ ఫలితాలలో వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ భద్రసేన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి 29 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 28 మంది విద్యార్థులు, బైపీసీ నుండి 15 మంది విద్యార్థులు వ్రాయగా 13 మంది, సీసీ నుండి 23 మంది పరీక్ష రాయగా 17 మంది విద్యార్థులతో 85.56 % శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం నుండి మొత్తం 63 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 54 మంది విద్యార్థులు 85.71 % శాతంతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి భానుప్రియ 838, ప్రశాంతి 837 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానం, బైపిసి విభాగం నుండి హారిక 793, ధరణి 791 ప్రథమ ద్వితీయ స్థానాలు, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ప్రహర్షిని 463 గౌతమ్ 443, బైపీసీ విభాగంలో మహేశ్వరి 389, రజిత 386 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఏప్రిల్ 22 :(నవభూమి)-** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్రీ.శే. గుంజల రాజి రెడ్డి కుమారుడు విజయ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన. రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం





**మహబూబాబాద్ టౌన్/ బ్రాహ్మణపల్లి, ఏప్రిల్ 22, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, వారి సమక్షంలో ప్రతి తరగతిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధి దృష్ట్యా బ్రాహ్మణపల్లి ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సోల్జర్స్ (బెడ్స్)అనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాశ్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మెర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి, పంచాయతీ కార్యదర్శి కుమార్, గ్రామస్తులు అక్బర్, అఫ్రోజ్, జనార్దన్, మహేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చేవెళ్లలో ఘనంగా ఇంద్రారెడ్డి వర్ధంతి వేడుకలు

- తుదిశ్వాస ఉన్నంత వరకు చేవెళ్లకు సేవ చేస్తాం
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- కౌకుంట్లలో ఘనంగా ఇంద్రారెడ్డి వేడుకలు
- సమాధి వద్ద ఘన నివాళులు అర్పించిన ఇంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు
- భారీగా తరలివచ్చిన ఇంద్రన్న అభిమానులు







**చేవెళ్ల, ఏప్రిల్ 22 నవభూమి :** పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తుదిశ్వాస ఉన్నంత వరకు సేవ చేస్తామని మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. దివంగత మాజీ హెూంమంత్రి ఇంద్రారెడ్డి 25 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద కుటుంబ సభ్యులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కోడళ్లు, ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి సబిత రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంద్రారెడ్డి మృతిచెంది 25 సంవత్సరాలైనా ప్రజల్లో ఇప్పటికి చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఇంద్రారెడ్డిపై చూపించే ప్రజల ఆదరభిమానాలే తమకు కొండంతా బలాన్ని ఇస్తుందన్నారు. తమ కుటుంబంపై చేవెళ్ల ప్రాంతం ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధితోపాటు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు చేవెళ్ల మండలకేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, శేరి శివారెడ్డి, బీమయ్య, జహంగీర్, జి.రవికాంత్‌రెడ్డి, కర్నె శివప్రసాద్, ఎం.యాదగిరి, పార్టీ నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇంద్రన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# ఎండాకాలం వడదెబ్బకు జాగ్రత్తలతోనే నివారణ

- తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్



**జన్నారం, నవభూమి:-** రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎండలు ఎక్కువైనప్పుడు తీవ్ర వడగాల్పులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి మొదటగా తీవ్రమైన తల నొప్పి వస్తుంది. నాడి వేగంగా కొట్టుకుంటుంది. నాలుక తడి ఆరిపోయి ఎండిపోతుంది శరీరంలో కనీస నీటి శాతం తగ్గిపోవడం. మనిషి పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితికి చేరడం... వడదెబ్బ తగితే చేసే ప్రథమ చికిత్స..! వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడకు తీసుకెళ్ళాలి సదరు వ్యక్తి శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి ఉప్పు కల్పిన మజ్జిగ, కొబ్బరి నీళ్లు గ్లూకోజ్ లేదా ఓఆర్ఎ ఎస్ కచ్చిన నీటిని త్రాగించాలి. ప్రథమ చికిత్స అనంతరం వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళాలి.. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..!! బయట ఎండ తీవ్రత బాగా ఉన్నప్పుడు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు. తప్పనిసరిగా బయటకు వెళ్ళాల్సి వస్తే ఛత్రి, టోప్ తప్పక ధరించాలి ఎండను తట్టుకునే తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి. నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బైకు మీద దూరపు ప్రయాణాలు అసలు పెట్టుకోకూడదు.

